**SET – 4**

**Series : SGN/C**

**Code No. 7**

Candidates must write the Code on the title page of the answer-book.

**Roll No.** | | | | | | | |

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **4** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **12** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి **15** నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం **10.15** ని యివ్వబడుతుంది. **10.15** నుండి **10.30** వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **4** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# TELUGU

## తెలుగు

సమయం *: **3** గంటలు]* — *[మొత్తం మార్కులు : **100***

*Time allowed : **3** hours]* — *[Maximum marks : **100***

### విభాగం - ఎ

1. (అ) ఈ క్రింది వానిలో **ఒక** దానికి గణ విభజన చేసి, పద్య లక్షణాలతో సమన్వయం చేయండి. **1 × 5 = 5**

(i) వీణల్మీటుచు బాడుచున్ కులుకుచున్ వింతల్ వినోదంబులున్

(ii) వినుదట జీవులమాటలు

చనుదట చనరానిచోట్ల శరణార్థులకో



collegedunia India's largest Student Review Platform

(ఆ) క్రింది వానిలో **రెండింటికి** అలంకారం గుర్తించి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **2 × 5 = 10**

(i) కాల యముని వలె యుద్ధరంగమందు సంచరించు సోమనాథుని చూసి శత్రుసైన్యము భీతిల్లినది.

(ii) ఈ చీకటి చక్రవాక పక్షుల విరహాగ్ని ధూమమా అనునట్లున్నది.

(iii) ఆయన మాట కఠినమైనా మనసు వెన్న.

2. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి. **1 × 7 = 7**

It is beyond doubt that the threats of disintegration are staring us in the face. If we Indians keep on remaining disunited in the name of religion, community or language, the country will become weak. If we do not sink petty differences our freedom is in peril. Divisions on the basis of language or community will have serious repercussions. We must realize that we have the strong bond of cultural heritage and must not let ourselves fall apart and disintegrate. We must show to the world that a country with as old tradition as ours can hold back personal differences for the sake of higher interest of the country. Toleration, co-operation and feeling of brotherhood should guide us in maintaining the national unity of our country.

## విభాగం - బి

3. క్రింది గద్యాంశం చదివి, దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 2 = 10**

అలుగురాజు జ్యేష్ఠపట్టి నలగామరాజు. తండ్రి తర్వాత పల్నాడు గద్దె నెక్కాడు. అలుగురాజుకు సతులు ముగ్గురు. నలగామరాజు తొలి భార్య సంతానం. పెదమలిదేవుడు, పినమలిదేవుడు, బాల మలిదేవుడు, జుట్టిరాజు, పెరుమాళ్ళరాజు, కామరాజు ద్వితీయ కళత్రానికి జన్మించారు. పల్నాటి రాజ్యంలోని చిట్టిగామాలపాడులో రామిరెడ్డి ఒక కర్షకుడు. నిస్సంతు. ఒకనాడు పొలాన్ని దున్నుతుంటే పసిబిడ్డ రోదన పొదలో నుండి విన్పించింది. వెంటనే ఆ బిడ్డను ఇంటికి తీసుకెళ్ళాడు. ఆ దంపతులు ఆ బిడ్డను తమ అదృష్టంగా భావించారు. నాగేంద్రుని వరప్రసాదం వల్లనూ, నాగలి దున్నుతూ ఉంటేనూ ఆ బిడ్డ తమకు దొరికింది కనుక నాగమ్మ అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకోసాగారు. బాల్యమంతా నాగమ్మ ఆడింది ఆటగా పాడింది పాటగా పెరిగింది. యుక్తవయసు రాగానే ఆమెకు పెళ్ళి చేశారు. విధి వక్రించి కొంతకాలానికే నాగమ్మ భర్తకు నూరేళ్ళు నిండాయి. ధైర్యం కోల్పోకుండా వితంతువైన నాగమ్మ చదువుతోపాటు కత్తిసాము విలువిద్య వంటి యుద్ధవిద్యలు నేర్చుకుంది.

ఒకరోజు నలగామరాజు తన సేనతో చిట్టిగామాలపాడు సమీపాన గల అడవికి వేటకు వెళ్ళాడు. అలసి విశ్రాంతి తీసుకోబోయే సమయంలో ఒక బెబ్బులి మీదకు రాసాగింది. ఆయుధం అందుకునే సమయం లేదు. ఇంతలో విచిత్రంగా అమ్మొకటి సూటిగావచ్చి దాని గుండెల్లో గుచ్చుకుంది. తనప్రాణదాత ఎవరు ? అని నలగాముడు శరమొచ్చిన దిక్కుకేసి చూశాడు. మరొక విస్మయం. ఆమె ఒక కర్షక వనిత. రాజ



collegedunia
India's largest Student Review Platform

ప్రశంసలందుకున్న నాగమ్మ తమకున్నంతలో వారికి రుచికరమైన భోజనం పెట్టి వారిని సాగనంపింది. నలగాముడు రాజధాని గురజాల చేరగానే పరిపాలనలో సలహాలివ్వటానికి ముఖ్యపట్టణం రమ్మని ఆహ్వానమంపాడు. ఇంకేముంది ? నాగమ్మ పని రొట్టెవిరిగి నేతిలో పడ్డట్టయింది. వెంటనే నాగమ్మ నలగాముని ఆంతరంగిక పరివారంలో చేరింది. సలహాలివ్వటంతోపాటు మెల్లగా అధికార పగ్గాలు చేపట్టడానికి పావులు కదిపింది. తనకు అనుకూలురైన వారిని చాపకింద నీరులా కీలక పదవుల్లో నియమించింది. రాజును కీలుబొమ్మను చేసింది. సచ్చీలుడైన మంత్రి బ్రహ్మనాయుడుపై కొండెములు చెప్పి, అనుమానాలు రేకెత్తించి, ద్వేషము కల్పించి అతనిని పదవీచ్యుతుణ్ణి చేయటంలో విజయం సాధించింది.

**ప్రశ్నలు :**

(i) యుక్తవయస్సులో నాగమ్మకు వచ్చిన కష్టమేమి ?

(ii) నాగమ్మ నలగాముని ఎలా రక్షించింది ?

(iii) నలగాముడు నాగమ్మ రుణం ఎలా తీర్చుకున్నాడు ?

(iv) బ్రహ్మనాయుడు పదవీచ్యుతుడెలా అయ్యాడు ?

(v) 'రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయింది' అనే సామెతకు అర్థమేమిటి ?

### విభాగం – సి

4. ఈ క్రింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి **రెండు వందల** పదాల్లో వ్యాసం రాయండి. **1 × 10 = 10**

(i) తెలుగు భాషాభివృద్ధికి మార్గాలు

(ii) నిరుద్యోగ సమస్య

(iii) ఉగ్రవాదం – పరిష్కార మార్గాలు

(iv) ఇంటర్నెట్ – విద్యార్థులపై ప్రభావం

### విభాగం – డి

5. క్రింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి. **1 × 4 = 4**

(i) అది శరీరం ఉన్నంతవరకు ఉంటుంది కాబోలు.

(ii) పోలీసులకు భ్రమ కలిగించడానికి వాడు చేసిన ప్రయత్నమది.

6. క్రింది వానిలో **రెండింటికి** సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) యజమాని తండ్రిని గూర్చి తెల్పి ఎద్దుతో అతనికి గల స్నేహాన్ని వివరించండి.

(ii) చార్మినార్ నిర్మాణ ప్రాముఖ్యతను తెల్పి గోలకొండ ప్రభువుల సాహిత్య సేవను విశదపరచండి.

(iii) కవిగా నవలాకారునిగా బాపిరాజు విశిష్టతలేవి ?



collegedunia.com India's largest Student Review Platform

7. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

(i) 'పైపంట' నాటిక నామ సార్థక్యమెట్టిది ?

(ii) వీరయ్య పుల్లమ్మల పెళ్ళి బంధం తెగేందుకు దారి తీసిన పరిస్థితులు పేర్కొని వీరయ్యకు కనువిప్పు కలిగిన తీరు తెల్పండి.

8. క్రింది వానిలో ఒక పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతిపదానికి అర్థం వ్రాసి తాత్పర్యాలను పేర్కొనండి. **1 × 8 = 8**

(i) ఏమో నా హృదయంబు నిన్ను గని యిట్లే చాపమందాసమై
భామా సన్నిధి నుబ్బుచున్నయది నీ బాహాప్రతాపంబు ని
స్సీమంబే నొకింతసే పిచట నుజ్జృంభించి రాజేయుమా
నామీద న్నిగుడింపుమా నిశిత నానాక్రూర నారాచముల్

(ii) ఈసును గోపము న్మది వహించి పులోమజ వేడి మాటకై
గాసిలి మేన సొమ్ముడిపి కన్నుల ( గ్రమ్మెడు నీట( జందనం
గోసరిలంగ (జేసి శిరమొయ్యన వంచి కపోలపాళిపై(
జే సమకొల్పి యొక్క యెడ( జింతులుచుండెడు నంతలోపలన్

9. క్రింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి. **1 × 4 = 4**

(i) అక్కడే నిలబడిపోతాయి హర్షం వర్షంగా కురిపిస్తూ

(ii) కాలువై కన్నీరు గార;
కండ్లపై రెండు చేతులాడ

10. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

(i) బాలజీతగాని దైన్యభరితమైన జీవితానికి కవి ఊహించిన కారణాలు తెల్పండి.

(ii) కిరాతుడు అర్జునుని యుద్ధానికి ప్రేరేపించిన తీరు వివరించండి.

11. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

(i) శతక లక్షణాల్ని తెల్పి ఏదైనా ఒక నీతి శతకం గురించి విశదపరచండి.

(ii) నాటక స్వరూపం తెల్పి, సాహితీ లోకంలో నాటకం ప్రాముఖ్యతను వివరించండి.

12. క్రింది వానిలో **ఇరువురు** కవుల్ని పరిచయం చేయండి. **2 × 4 = 8**

(i) చేమకూర వెంకటకవి

(ii) అల్లసాని పెద్దన

(iii) శ్రీశ్రీ



collegedunia.com India's largest Student Review Platform